GOLKONDA PATRIKA
HYDERABAD. Dt.

చందా వివరాలు:		సంపుటము	10
సంవత్సరమునకు	రు 25-0-0	సంచిక	28
అర్ధ "	13-0-0	పేజీలు	4
మూడుమాసాలకు	6-12-0	విడిప్రతిక	0-1-0

హైద్రాబాద్ 4-2-1957 సోమవారము

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

కుష్ఠు & బొల్లి
సకల సజాతీయ, చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స మా అత్యద్భుత కుష్ఠులోగ నివారిణి. ధనికులకు, పేదలకు ముఖ్య తరగతి వారికి అందుబాటులో వుండేటట్లు తయారు చేయబడినవి.
రెడ్డి అండ్ కో.,
(రిజిస్టర్డు) స్థాపితం: 1920.
బ్రాంచి ఆఫీసు:- 3560, కింగ్స్‌వే సికింద్రాబాదు.
H.O. గోలాలపురం, (వయా) తణుకు తూ. గో. గోదావరి (జిల్లా)

ముందుపాకిస్థాన్ వాగ్దానంచెల్లిస్తేనే, ఇండియా ప్లెబిసైట్ మాట

సమితిలో కాశ్మీర్ సమస్య వచ్చేసరికిఎన్నో ప్రభావాలుపడి అసలు విషయంమరుగౌతున్నదనివెహ్రూ

స్వతంత్రులకు ఓటువేయడం నిష్ప్రయోజనం

కమలాపురం గ్రామంలో హోంమంత్రి ప్రసంగం

హుజూరాబాద్, ఫిబ్ర 3

గతనెల 30 వ తేదీన శ్రీయుత హెజబ్బాడ గోపాలరెడ్డి హోంశాఖా మంత్రిగారు కమలాపురము గ్రామమునకు సాయంత్రం 4 గంటలకు విచ్చేసిరి- కాలూకా కాంగ్రెసువారు ముందుండి ఒక బహిరంగసభా వేదిక ఏర్పాటుచేయబడెను. యీ సభకు శ్రీయుత కోరపల్లి గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించిరి- ఈసభలోమంత్రిగారు కాంగ్రెసు ప్రభుత్వము చేసిన అభివృద్ధిని వివరించుచూ కాంగ్రెసు అభ్యర్థులకే మీ ఓట్లను చేయవలసిన దనియు పరిటియున్నతంత్రఅభ్యర్థులకు ఓటువేసినచో లాభము లేదనియు కుల తత్వములపై ప్రచారము చేసి ఓట్లు సంపాదించడం దేశమునకు క్షేమకరము కాదనియు ప్రబోధించిరి. అందరు వాత శ్రీయుత పెండి, అప్పారావు ఎంతాయితీయోగ్య పైన ప్రెసిడెంటుగారి కృతజ్ఞతాభి వందనము తో సభ ముగిసెను.

నాటకశాల కొరత

జస్టిస్ చంద్రారెడ్డిగారి ప్రస్తావన

సికింద్రాబాద్, ఫిబ్ర 3

సికింద్రాబాద్‌లోని గుజరాతి ప్రముఖుల న్యాయాలయాల త్యాగరాయ వర్ధంత్యుత్సవాలు నిన్నటి నుండి ప్రారంభమయినవి. ఈ ఉత్సవాలు పదిరోజులు సాగుతాయి.

నిన్న ఉదయం త్యాగరాజారాధనలో, పూజాదికాలతో కార్యక్రమం మొదలైంది. ప్రథమ దివసకార్యక్రమానికి జస్టిస్ చంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు. అయిదుమల్లాడి బృందంవారి హంసధ్వని నాటక ప్రదర్శనానికి అధ్యక్షం వహిస్తూ జగత్తులో సత్యనిష్ఠ గంధమును నాటివేస్తూ హరిశ్చంద్రుని కథ ఎల్లకాలంస్మరణీయమగుచున్నదనీ, సత్యాన్వేషణమే పరమధర్మమనుటూ అయిదు ఇటువంటి ప్రబోధాత్మక నాటకాలు ప్రదర్శించి రంగస్థలాన్ని అభివృద్ధికి తేవడానికి హైద్రాబాద్‌లో ఒక నాటకశాలనైనా కృషిచేయాలనీ, ఇందుకు ప్రభుత్వాధ్యక్షుడు మంత్రి శ్రద్ధవహిస్తారనిఆశిస్తున్నామనీ పేర్కొన్నారు.

నాటకప్రదర్శనానికి అర్థికమంత్రి శ్రీ కె. వెంకట్రావుగారు కూడా హాజరయ్యారు. (స్వ. వి)

తెలంగాణమున కాంగ్రెస్ విజయానికి ప్రారంభ పూజ సి. కాశ్యాడ నియోజకవర్గంనుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు పోటీ లేకుండా ఎన్నుకోబడగ, శ్రీమతి ఎల్లాప్రగడ సీతాకుమారి.

అయ్యంగార్ పోటీచేక, ఎన్నికయ్యే సూచన

7న జేబర్, 22న నెహ్రూ వరంగల్ రాక: ఆంధ్రలో పండిత పంత్ పర్యటన కూడా

హైదరాబాద్, ఫిబ్ర 3

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీయు. ఎన్. ధేబర్ ఎన్నికల ప్రచారం కొరకు ఫిబ్రవరి 7, 8 తేదీలలో కొన్ని తెలంగాణా జిల్లాలు పర్యటిస్తారు.

విశాఖపట్నం జిల్లాలో పర్యటించి ఫిబ్రవరి 7వ తేదీ ఉదయము వరంగల్‌కు శ్రీ ధేబర్ విమానంమీద చేరుతారు. వరంగల్‌లో ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. అదే రోజు ఖమ్మం వెళ్ళి స్థానక కాంగ్రెసు కార్యకర్తలను కలసి సాయంత్రము బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. ఆరోజు రాత్రి ఖమ్మంలోనే వారు బసచేస్తారు.

ఫిబ్రవరి 8వ తేదీ ఉదయము ఖమ్మం నుండి హుజూర్‌నగర్, నల్లగొండ, భోనగిరిలలో కాంగ్రెస్ అధ్యక్షులు పర్యటిస్తారు. రాత్రి 10 గంటలకు హైదరాబాదు చేరుకొని ఫిబ్రవరి 9వ తేదీ ఉదయం బెంగుళూరుకు విమానంమీద వెళ్ళుతారు.

ఫిబ్రవరి 6వ తేదీ సాయంత్రం, హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి వరంగల్ చేరుకొని, శ్రీ ధేబర్ తెలంగాణా పర్యటన ముగిసే వరకు వారితోనే వుంటారు.

శ్రీ ధేబర్ ఆంధ్రమండలి లోక సభకు పోటీ లేకుండా కల్నల్ డి. ఎస్. రాజు, గంగాధరశివగార్లు ఎన్నిక కాగలిగేందుకు ఎ.పి.సి.సి. అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ రాజును అభినందించినట్లు గుంటూరు నుండి వార్త చేరింది. 'ఎన్నికల దక్షం పరిభ్రమించడం ప్రారంభించిందన్నమాట' అని శ్రీ ధేబర్ మాట్లాడుచూ సందర్భంలో ప్రస్తావించారు.

లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనము అయ్యంగార్ కూడా చిత్తూరు జనరల్ స్థానంనుండి పోటీ లేకుండా ఎన్నికకాయే అవకాశాలు నేడుకన్పిస్తున్నవని యు. పి. ఐ. విలేఖరి తెలుపుతున్నాడు. ఆ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న స్వతంత్రులంతా తమ నామినేషన్లు ఉపసంహరించుకొని సూచనున్నది.

నెహ్రూ పర్యటన

(ప్రధాని నెహ్రూ) ఆంధ్రలోకూడా ఒక రోజు ఎన్నికల ప్రచార పర్యటనకు అంగీకరించారని ఎ.పి.సి.సి. వర్గాలు తెలిపాయి

ఫిబ్రవరి 22వ తేదీన గన్నవరానికి విమానంలో చేరి అక్కడినుండి విజయవాడ వెళుతారు- పి.డబ్ల్యు.డి. మైదానంలో బహిరంగ సభలో మాట్లాడి నెహ్రూ తిరిగి విమానంలో వరంగల్ చేరుకుంటారు. సాయంత్రము 3 గంటలకు వరంగల్‌లో బహిరంగసభ, వరంగల్‌నుండి సాయంత్రమే హైద్రాబాద్ చేరి ఫతేమైదాన్ బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

హోంమంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ కూడా ఆంధ్రలో పర్యటించడానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది. (ఎ- ఎ- ఎస్-)

కేంద్రప్రభుత్వ కర్కులడిమాండ్లు

తమఇబ్బందుల విచారణకై ట్రిబ్యూనల్‌ను ఏర్పరచాలని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

కేంద్రప్రభుత్వ క్లర్కుల యూనియన్ ప్రభుత్వానికి తమ ఇబ్బందుల నివారణకు పూనుకోవాలని లేనిచో విరి డిమాండ్ల విచారణకై ఒక ట్రిబ్యూనల్‌నైనా నియమించాలని కోరబడినది-

ఈ ప్రభుత్వ గుమాస్తాల సంఘ అఖిల భారతీయ కార్యదర్శి కాంగ్రెసు నాయకులతో మాట్లాడుతూ అసిస్టెంట్ ఉద్యోగాలకు తమ్ముండే ఎక్కువ శాతములో భర్తీ చేయాలని వీరుద్యోగాల ధృవీకరణకై టైపింగ్ టెస్టును పెట్టకూడదని కోరుతున్నట్లు వ్యక్తపరిచారు. ఇంకా వీరి సంఘం అండర్ డివిజన్ క్లర్కు ఉద్యోగాలకై ప్రమోషన్ పరీక్షలు పెట్టాలని ఎత్తి చెప్పినట్లు తెలిపారు. మరియు పరీక్షా సిలబస్ కూడా మార్చాలని కోరుతున్నారు.

"స్నేహంకోరుతున్నాంకనుకనేఇన్నాళ్లూపాక్ నేనలనుకొంత కాశ్మీర్‌లో ఉండనిస్తున్నాం"

సమితి దళాలు మాభూభాగంలో ఎక్కడా విడియడం సహించమని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

"ప్రియతమమైన మా మాతృదేశంలోని ఏ భూభాగంమీద గాని పరాయి సేనలను ఇండియా విడియనీయదు. కాశ్మీర్‌లో యు. ఎన్. దళాన్ని ఉంచి ఇండియా-పాకిస్థాన్ సేనలను ఉపసంహరింపజేయాలని పాకిస్థాన్ ఐక్యరాజ్య సమితిని కోరడం సమన్యాయధార్మ స్థితికి విరుద్ధమైన చర్య" అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఉద్ఘాటించారు.

నేడిక్కడ బ్రహ్మాండమైన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ కాశ్మీర్ సమస్యను యు-ఎన్. కమీషన్‌తో చర్చించినప్పుడు అది కాశ్మీర్‌నుండి సేనలను పూర్తిగా ఉపసంహరించాలని పాకిస్థాన్‌ను ఆదేశించిందనీ, ఇండియా సేనలు తగ్గించబడాలని కోరిందనీ పైగా జమ్ము-కాశ్మీర్ రక్షణబాధ్యత యిండియాదే అని కమిషన్ అన్నట్లు స్పష్టంగా పేర్కొన్నదనీ తెలిపారు. ఆ పరిస్థితులలో కాశ్మీర్ [illegible] దళం [illegible] అని [illegible] విచిత్ర విషయమే. మా [illegible] దేశంలోని ఏ భూభాగంలోనైనా పరాయి సేనలు విడియడాన్ని ఇండియా సహించదు అని నెహ్రూ ప్రకటించారు.

ఇండియా నిజాయితీ

అసలు పాకిస్థాన్‌తో స్నేహం కాంక్షిస్తున్నాం కనుకనే, ఇన్నాళ్ళూ పాక్ సేనలు కాశ్మీర్ కొంత భాగాన్ని ఆక్రమించుకొనియున్నా సహించాం, వాటి ఉపసంహరణకు పట్టుబట్టలేదు అని కూడా నెహ్రూ అన్నారు.

కొందరు ఈజిప్టు యు. ఎన్. దళంలో భాగంగా ఇండియా సేనలు పనిచేయగలిగినప్పుడు కాశ్మీర్‌కు యు-ఎన్ దళాన్ని ఎందుకు రానివ్వరాదని ప్రశ్నిస్తున్నారు. రెంటికీ సామ్యమే లేదు. అక్కడ ఈజిప్టు అంగీకరిస్తే యు. ఎన్. దళం ప్రవేశించిందన్న విషయం మరువరాదు అని నెహ్రూ పేర్కొన్నారు.

ఇండియా చేసిన అంతర్జాతీయ వాగ్దానాలను ఎన్నడూ భంగకరదలేదు, భంగపరచదలచదు. ఫలితాలెలాఉన్నా సరే. వాగ్దాన భంగం చేసిన దేశం తన గౌరవాన్నే కోల్పోయి భంగపడుతుంది అని నెహ్రూ అన్నారు.

వాగ్దానాలు భంగపరిచిందేలేదు

నేను చేసిన అంతర్జాతీయ వాగ్దానం ఫలానా అమలు జరపలేదని ఎవరైనా ఋజువు పరచగలిగితే దాన్ని ఇప్పుడు అమలు పరచనైనా పరుస్తాను, లేదా రాజీనామానైనా ఇస్తాను. ఇదే నేను పార్లమెంటులో కూడా అన్నాను అని నెహ్రూ స్పష్టపరిచారు.

ప్రధాని నెహ్రూ కాశ్మీర్ సమస్యను వివులీకరిస్తూ యిలా వర్ణించారు:

"కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరిపిస్తామని చెప్పి వాగ్దానం భంగము చేసిందని ఇండియాపై ఆరోపిస్తున్నారు. అసలు విషయం గమనించాలి. పాకిస్థాన్ దురాక్రమణదారు. దాని సేనలు ఉపసంహరించబడితేనే ప్లెబిసైట్ జరిపించాల్సి ఉంటుంది. అభిప్రాయసేకరణలూ పొరుగున ఉన్నాయి ఏనాటికైనా సేనలు వెనుకకు వెళ్ళి ప్రజాభిప్రాయ సేకరణ జరిపేటట్లు. పాకిస్థాన్ దురాక్రమణదారు. ఆక్రమణదారుగా వ్యవహరించి చర్య తీసుకోమని పట్టుపట్టే హక్కు మాకు ఉంది. అయినా పొరుగు రాజ్యము యితరుల చూపులలో చిన్నతనము పొందడం మాకిష్టంలేకపోయింది. స్నేహపూర్వకంగా పరిస్థితిని పరిష్కరించ దలచడం వల్ల మా హక్కును మేము వదులుకుంటామని అర్థం కాదు. ప్లెబిసైట్ జరిపేందుకు కల్పించవలసిన పరిస్థితికి సంబంధించిన వాగ్దానాలకు పాకిస్థాన్ సహకరించకపోతే, ఇండియా ప్లెబిసైట్ జరపగలదా? మరి ఇండియా వాగ్దానభంగం చేస్తుందెక్కడి?

మండలిలో పరిస్థితి

భద్రతామండలి యీ వ్యవహారమంతా ఆలోచించకుండా కాశ్మీర్ సమస్యను స్థానీయులకంగా చర్చించడము విచారకరం. భద్రతామండలిలో ఇండియామీద కోపమున్న దేశాలున్నాయి. పరస్పరలాభాలకై సైనిక సంఘంలో చేరుటలు కలిపిన దేశాలున్నాయి. కాశ్మీర్ విషయము వచ్చినప్పుడు యీ ప్రభావాలన్నీ పని చేస్తున్నాయి కాబట్టి సమన్యాయ యథార్థాన్ని గూర్చి ఆలోచించడం జరగడంలేదు."

ప్రధాని నెహ్రూ కాశ్మీర్ ఒడంబడికను సమర్థించారు. అమెరికా పైన నమ్మకంవల్ల ఇండియా కాశ్మీర్‌పట్ల పాకిస్థాన్ జరిపిన పరిస్థితి మూల విషయమాయనతన ప్రసంగములో విపులపరిచారు.

శాంతిపథం వదలము

ఇండియా ఏమైనా కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి శాంతిపథం మాత్రం వదలదని నెహ్రూ పునః ప్రకటించారు. 1947 లో కాశ్మీర్ న్యాయబద్ధంగా ఇండియాలో చేరింది అయినా ప్లెబిసైట్‌నుకోరుతున్నారు. కాశ్మీర్‌లో ఎన్నో అభివృద్ధికర కార్యాలు జరగుతున్నాయి. పాకిస్థాన్ ఆక్రమిత ప్రాంతంలో అటువంటి పనీ లేదు. కాశ్మీర్‌లో ఏమీ జరగలేదనడం కళ్ళకు గంతలు కట్టడమే అని నెహ్రూ అన్నారు. తొమ్మిదేండ్ల క్రితమే ఇండియాలో కాశ్మీర్ కలిసింది. జనవరి 26 ప్రత్యేకత ఏమీ లేదు. ఈ విషయాన్ని భద్రతామండలి గ్రహించలేకపోయిందని నెహ్రూ అన్నారు.

కాశ్మీర్ అభ్యుదయమే ప్రధానం

కాశ్మీర్ ఏదేశంలోఉన్నా, దాని అభ్యుదయమే ప్రధానం. ఇండియాలో చేరడం కాశ్మీర్ ప్రజలకు యిష్టమే లేకుంటే వారిని ఇన్నాళ్ళు ఆపి ఉంచగలమా? విభేదాలు ఎలా తొలగేదనీ కూడా నెహ్రూ ప్రస్తావించారు.

ప్రదర్శనలపట్ల నిరసన

ఢిల్లీలోను యితరత్రా జరిగిన పాక్ వ్యతిరేక ప్రదర్శనలనాయన నిరసించి ఇటువంటి ప్రదర్శనకూడదని ముఖ్యంగా విద్యార్థి లోకానికి నేడు తిరిగి విజ్ఞప్తి చేశారు. (యు-పి-ఐ)

కళాపేక్షను పుష్టించే ఉద్విగ్న వాతావరణం

క్రమశిక్షణగల సమాజాలు కల్పించాలని ఐ. ఎన్. టి. నాటక గోష్ఠిలో సూచన

(మూవిలేఖిని)

హైదరాబాద్, ఫిబ్ర 3

ప్రజాక్షేమంతో కళాభిమానంతో మెలగగల సమాజాలు దేశమంతా వ్యాప్తిచెంది ప్రజలలో కళాపేక్షను పుష్టించగల ఉద్విగ్న వాతావరణాన్ని ఏర్పరచినప్పుడే దేశంలో కళలు పుంజుకుంటాయి. అప్పుడే నృత్యంగాని, నాట్యంగాని, నాటకరంగంగాని పరిపుష్టమై హర్షప్రదం అవుతుందని యీరోజుయం ఐ.ఎన్.టి నృత్యనాటకోత్సవాల సందర్భంగా ఏర్పాటైన నాటకగోష్ఠికి అధ్యక్షత వహిస్తూ శ్రీ విస్సా అప్పారావు గారన్నారు.

ఐ-ఎన్-టి. వృత్తనాటకోత్సవాల సందర్భంగా తెలుకిన సావనీర్‌ను శ్రీ విస్సాఅప్పారావుగారు ఆవిష్కరించారుకూడా.

ఐ-ఎన్-టి. కార్యదర్శి శ్రీ ఎ-ఆర్- కృష్ణఆదిలో నాటకసమాజాల నిర్వహణగూర్చి ఆశ్చర్యభావాలను వివరిస్తూ స్నేహస్ఫూర్తి, పరస్పరావగాహన, క్రమశిక్షణ ఎమెచ్యూర్ సంఘాల విజయానికి ముఖ్యమన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ కూర్మా వేణుగోపాల స్వామిగారు ప్రసంగిస్తూ ముఖ్యంగా యీనాడు నాటకసమాజాలు దెబ్బతినడానికి సమగ్ర పరిశ్రమలతో కూడిన నాటకశాలలు లేకపోవడమే కారణమున్నారు- పోర్టుకు యిచ్చుకోవలసినచోట్ల అద్దెశాలు తప్పితే నాటకప్రదర్శనలు స్వయం సమృద్ధం కాగలవని ఆయనఆశించారు. శాస్త్రీయమైన నాటకశాలల నిర్మాణానికి ప్రభుత్వంనుండి ధనం పొంది అడిటోరియంలు నిర్మించుకుంటున్న కళాశాలలు, పురపాలక సంఘాలు శ్రద్ధవహించాలంటూ ఆయన నటకులను పోషిస్తూ ప్రతి ప్రధానకేంద్రంలోను ఒక నాటకసమాజం కొత్తనాటకాలను ఏడాదిపొడవునా ప్రదర్శించి ప్రజలలో అభిరుచికల్పించగలందుకొక దీర్ఘకాల పథకాన్ని సూచించారు- ఇందుకు రచయితలు తమ ప్రయోగాత్మక తత్వాన్ని విడనాడి ప్రదర్శనయోగ్యమైన రచనలతో ముందుకువచ్చి సహకరించాలని ఆయనకోరారు.

(4 వ పేజీ చూడుడు)

సమసమాజ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వ కృషి

గిరిజనుల సన్మానపత్రానికిసమాధానమిస్తూ మంత్రి శ్రీ జె. వి. ప్రసంగ

హైద్రాబాద్, ఫిబ్ర 3

ఆదిలాబాదు జిల్లాలో పర్యటించి రాష్ట్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జె- వి- నరసింగరావు హైద్రాబాద్ చేరుకున్నారు.

పోస్నీరే గ్రామంలో [illegible] కళ్యాణమండపం [illegible] ప్రసంగించారు. పోస్నీరే [illegible] పంచాయతీ కమిటీవారు వారికి స్వాగతవచనం పలుకుచూ [illegible] ఇవ్వబడిన [illegible] ఆదివాసులు చెప్పుతూ అభివృద్ధి [illegible] కల సౌకర్యము కొరకు గ్రామస్థు[illegible] ప్రభుత్వములో వ్యాకయపూర్వ[illegible] గా సహకరించాలని శ్రీ నరసింగరావు అన్నారు.

ఆదిలాబాదు పట్టణంలో జరుగుతున్న 'కృతి'ను ఎన్నికలను కలక్టర్ [illegible] పాటలగాన మంత్రిగారు పర్యవేక్షించారు. గిమ్మ గ్రామానికూడా వెళ్ళి గ్రామ వాసుల శిక్షణశిబిరానికి శంకుస్థాపనం జరిపారు.

గ్రామస్థుల కోరికపై స్థానక అనట్టుగ పర్యవేక్షించి, ఆ రోజు సాయంత్రం మంత్రిగారు ఆదిలాబాదు చేరుకున్నారు. జనవరి 31న కలక్టరు, ఇతర అధికారులు పాటలరాగా శ్రీ నరసింగరావుగారు కేస్లాపూర్ జిల్లాకు [illegible] విద్యార్థులు [illegible] స్వాగతం [illegible] ఇవ్వబడిన [illegible] రంగారావు [illegible] కిబ్బి [illegible] రావు అన్నారు. గోండుజాతి తమ జాతి పద్ధతులను, ఆలవాట్లను మరచిపోయి కొలామునుండి మనులు కోవాలని శ్రీ నరసింగరావు కోరారు.

కిష్టాపూర్, చిత్తకూడ, కాల్లపల్లి, వెంకటాపురం గ్రామాలలోనూ పర్యటించి వారు లక్షెట్టిపేట చేరుకున్నారు. (ఎ.ఎస్.ఎస్)

లోకసభనామినేషన్లలో ఐదింటి నిరాకరణ

వికారాబాద్, నిజామాబాదుల్లో ప్రస్తుత ఎం.ఎల్. ఏలతో ప్రస్తుత ఎం.పిల నేరుపోటి

హైదరాబాద్, ఫిబ్ర 3

ఆంధ్రప్రదేశ్‌నుండి లోకసభకు గల 43 స్థానాలకు నామినేషన్లు దాఖలుచేసిన 185 మందిలో అయిదుగురి నామినేషన్లు మాత్రమే నిరాకరింపబడినట్లు నేడు తెలిసింది- వరంగల్, మహబూబాబాద్ నియోజకవర్గాలలో నామినేషన్ల పరిశీలన ఫలితాలింకా అందలేదు.

ఇప్పటికి మార్కాపురంనుండి కమ్యూనిస్టు డమ్మీఅభ్యర్థి ఎస్. కాశిరెడ్డిమాత్రమే ఉపసంహరించుకున్నారు- కాంగ్రెసు కమ్యూనిస్టు అభ్యర్థులమధ్య నేరుగా పోటీ ఉంటుంది.

నామినేషన్లు తోసివేయబడిన వారు: ఎస్- సోమేశ్వరరావు స్వతంత్రుడు, బి- ఆనందరావు స్వతంత్రుడు, డా॥ ఎస్- వల్లభరావు స్వతంత్రుడు, వరకాంతిగోపాలరెడ్డి కాం(డమ్మీ) వికారాబాద్, పట్టాభిరామయ్య స్వ- నిజామాబాద్.

వికారాబాద్ స్థానంనుండి ప్రస్తుత ఎం.పి. డా॥ ఎస్-ఎం- జయదేవ్ ప్రస్తుతశాసనసభ్యురాలు శ్రీమతి సంగీతలక్ష్మీబాయమ్మ(కాం) లోను, నిజామాబాద్ స్థానంనుండి ప్రస్తుత ఎం-పి శ్రీహెచ్- సి- హెడా (కాం) ప్రస్తుతశాసనసభ్యుడు శ్రీ జి- రాజారాంతోను నేరుగా పోటీ పడుతున్నారు. (యు పి-ఐ)

జయపుర సంస్థానాధీశ్వరులగు శ్రీ రామకృష్ణారావు గారిని ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులు 1956 డిసెంబర్ 7వ తేదీనుండి యీనాడు క్షేత్రవిశ్వవిద్యాలయ సెనెట్‌సభ్యుడుగా నియమించినట్లు అధికార ప్రకటన చేసినారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము
హైద్రాబాదు
నేడు
స్త్రీల రోజు.
పురుషులకు ప్రవేశము లేదు. స్టాల్సు వద్ద కావలసిన కొద్ది మంది పురుషులు తోడవచ్చును.

ఇండియాలో జీడిమామిడి పంట అభివృద్ధి

జీడికాయల ఉత్పత్తి విషయంలో ప్రపంచంలోకెల్లా ఇండియాదే అగ్రస్థానం- ప్రస్తుతం ఇండియాలో ఏటా 60,450 టన్నుల జీడికాయలు ఉత్పత్తి చేయబడుతున్నాయి- కాగా అంతర్జాతీయంగా నిర్వహించబడుతున్న జీడిపప్పు, జీడినూనెల వ్యాపారంలో సూటికినుమూరు. 90 వంతులు భారతదేశం హస్తగతమైంది. జీడిపప్పు మొదలైనవస్తువులను ప్రపంచంలో ఎక్కువగా కొంటున్న దేశాలలో బ్రిటను అమెరికాలు ముఖ్యంగా పేర్కొనదగినవి- భారతదేశంలో ఉత్పత్తి అవుతున్న యీ పదార్థాలలో సూటికి 75 వంతులు యీ రెండుదేశాలకే ఎగుమతిచేయబడుతున్నాయి.

ఇటీవల కొలదినంవత్సరాలుగా జీడిపప్పుఉత్పత్తి ఎంతో పెరిగింది, 1955-56 లో ఇండియా 1292 కోట్ల రూపాయలఖరీదుచేసే జీడిపప్పును ఎగుమతిచేసింది- దీనికితోడు ఏటా అరవైలక్షల రూపాయల జీడినూనెను కూడా ఎగుమతిచేస్తోంది.

ప్రపంచం [illegible] తక్కిన అన్ని దేశాలకంటే [illegible] యాయే ఎక్కువగా జీడిమా[illegible]ట పండిస్తున్నప్పటికీ [illegible] బన[illegible] ఇయంలోఇం[illegible]షకత్వాన్ని సం[illegible] ప్రాధి భారత [illegible]పడా [illegible] వైజ్ఞాన [illegible]

[illegible]వగంబంలో ఎక్కువగా మిరి[illegible]నవభారత్ [illegible]ండించే దేశాలలో ఇండి[illegible]ర్:- శాస్త్రీయ పద్ధతిలో ప్రథమస్థానం వహిస్తుంది- ఇండియన్ దేశానిది ద్వితీయస్థానం.

[illegible]ర్:- దేశనాగరికత్వాన్ని నిలబెట్టడానికిగాను [illegible]వ్యం తగినదర్యలు తీసు[illegible]ంది.

[illegible]యే ప్రణాళికకిందఅభివృద్ధి [illegible]య తీయ ప్రణాళికాకాలంలో [illegible]లో 36 వేల టన్నుల నల్లమిరి[illegible]లను పండించాలని లక్ష్యం నిర్ణ[illegible]బడింది.

[illegible]మలబారుజిల్లాలో కన్నమూర్ [illegible]ధానకార్యాలయంగా ఒక అభి[illegible]వృద్ధిపథకం నిర్వహించబడుతోంది. భారతప్రభుత్వం యీపథకం నిర్వహణకు పెట్టుబడిని సమకూరుస్తోంది. మిరియంతోటలను తీవ్రతరంగాసాగుచేయడం, మిరియంమొక్కలనుసీడను కల్పించడానికిగాను ద్రాక్షలతలను వేయడం, మేలిరకం మిరియంవిత్తనాలను పోగుచేసి పంపిణీచేయడం- ఇవే యీపథకం లక్ష్యాలు- పునర్వ్యవస్థీకృతమైన కేరళరాష్ట్రంతట్టా యీ పథకం అమలుజరుగుతోంది- నిజానికి, భారతదేశపు మొత్తం మిరియం ఉత్పత్తిలో నూరింట 92 వంతులు కేరళరాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతోంది.

తిరువాన్కూరు-కొచ్చిన్ ప్రాంతం అవసరాలనిమిత్తంతోడు పూజావద్ద మిరియంపంట పరిశోధనాకేంద్రం ఒకటి నెలకొల్పబడుతుంది.

మిరియంపంట వ్యాప్తి

కేరళరాష్ట్రంలోనేగాక, పశ్చిమ బెంగాలు, అండమాన్, నికోబారు దీవులు, మైసూర్ మొదలైన రాష్ట్రాలలో మిరియంపంట వేయడానికిగల అవకాశాలనుగురించి నేడు పరిశోధనలు జరుగుతున్నాయి- ఉత్తర అస్సాంలో జోర్‌హాట్‌నమీపాల నెలకొల్పబడిన మిరియంపంట పరిశోధనాకేంద్రం అప్పుడే పనిప్రారంభించింది- బొంబాయిరాష్ట్రంలో మిరియంపరిశ్రమ పునర్వ్యవస్థీకరించబడింది.

మిరియంపంట అభివృద్ధికిరాష్ట్రాల ప్రణాళికలలో 14 లక్షల 80 వేల రూపాయలు ఖర్చుకాగల పథకాలు చేర్చబడ్డాయి.

మిరియంపంట అభివృద్ధి చేసేందుకుగాను మద్రాసురాష్ట్రానికి భారతప్రభుత్వం ఒక పథకాన్ని మంజూరుచేసింది. అస్సాంలో ఒక మిరియంపంట పరిశోధనపథకం అమలుజరుగుతోంది- మిరియంపరిశ్రమ అభివృద్ధికిగాను బొంబాయి రాష్ట్రానికి ఒక లక్షయాభైవేల రూపాయలు కేటాయించబడింది. అస్సాంరాష్ట్రంకూడా ఇందుకు ఒక పథకాన్ని సిద్ధపరచి, దానిని నిర్వహించడానికిసొమ్ము కేటాయించింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలం పూర్తిఅయ్యేనరికి మిరియంపంట తనస్థానమైన నైరృతి భారతప్రాంతంనుంచి భారతదేశపు పశ్చిమతీరానికు కూడా వ్యాప్తి చెందగలదని ఆశించబడుతోంది.

కేంద్రంకూడా ఒకటి- నెలకొల్పాలనిఉద్దేశించబడింది- మధ్యప్రదేశ్‌లో పెద్దఎత్తున జీడిమామిడిపంటను పండించడానికి ఏర్పాట్లుచేసి- తద్వారా కొండజాతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలన్నదే యీపథకలక్ష్యం- మేలిరకం జీడిమామిడిచెట్లు స్థానికంగా లభించవుగనుక- బొంబాయి- మద్రాసు- కేరళరాష్ట్రాలనుండిమేలిరకం విత్తనాలను దిగుమతిచేయాలని యీపథకంకింద సంకల్పించబడింది.

మిరియాలపంట

అభివృద్ధికి పథకాలు

భారతదేశానికి విశేషంగా డాలర్లను ఆర్జిస్తున్న సరుకులలో నల్లమిరియాలు ఒకటి- వీటిఎగుమతులవల్ల సాలీనా భారతదేశానికి 23 కోట్ల రూపాయలవిలువైన విదేశద్రవ్యం లభిస్తోంది.

యుద్ధానికి పూర్వం దేశంలో 18,500 టన్నుల నల్లమిరియాలు ఉత్పత్తి అవుతూఉండగా, 1955-56 నాటికి ఆ ఉత్పత్తి 26 వేల టన్నులకు హెచ్చింది. యుద్ధానికి పూర్వం కంటే, ఇప్పుడు వీటిధర సుమారు 36 రెట్లుపెరగడంతో వీటిఎగుమతుల వల్ల భారతదేశం విశేషంగా విదేశద్రవ్యం సంపాదిస్తోంది.

ప్రపంచంలో ఎక్కువగా మిరియాలు పండించే దేశాలలో ఇండియా [illegible]యే ప్రథమస్థానం వహిస్తుంది- ఇండియన్ దేశానిది ద్వితీయస్థానం. [illegible] నిలబెట్టడానికిగాను [illegible]వ్యం తగినదర్యలు తీసు[illegible]ంది.

[illegible]యే ప్రణాళికకిందఅభివృద్ధి [illegible]య తీయ ప్రణాళికాకాలంలో [illegible]లో 36 వేల టన్నుల నల్లమిరి[illegible]లను పండించాలని లక్ష్యం నిర్ణ[illegible]బడింది.

[illegible]మలబారుజిల్లాలో కన్నమూర్ [illegible]ధానకార్యాలయంగా ఒక అభి[illegible]వృద్ధిపథకం నిర్వహించబడుతోంది. భారతప్రభుత్వం యీపథకం నిర్వహణకు పెట్టుబడిని సమకూరుస్తోంది. మిరియంతోటలను తీవ్రతరంగాసాగుచేయడం, మిరియంమొక్కలనుసీడను కల్పించడానికిగాను ద్రాక్షలతలను వేయడం, మేలిరకం మిరియంవిత్తనాలను పోగుచేసి పంపిణీచేయడం- ఇవే యీపథకం లక్ష్యాలు- పునర్వ్యవస్థీకృతమైన కేరళరాష్ట్రంతట్టా యీ పథకం అమలుజరుగుతోంది- నిజానికి, భారతదేశపు మొత్తం మిరియం ఉత్పత్తిలో నూరింట 92 వంతులు కేరళరాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతోంది.

తిరువాన్కూరు-కొచ్చిన్ ప్రాంతం అవసరాలనిమిత్తంతోడు పూజావద్ద మిరియంపంట పరిశోధనాకేంద్రం ఒకటి నెలకొల్పబడుతుంది.

మిరియంపంట వ్యాప్తి

కేరళరాష్ట్రంలోనేగాక, పశ్చిమ బెంగాలు, అండమాన్, నికోబారు దీవులు, మైసూర్ మొదలైన రాష్ట్రాలలో మిరియంపంట వేయడానికిగల అవకాశాలనుగురించి నేడు పరిశోధనలు జరుగుతున్నాయి- ఉత్తర అస్సాంలో జోర్‌హాట్‌నమీపాల నెలకొల్పబడిన మిరియంపంట పరిశోధనాకేంద్రం అప్పుడే పనిప్రారంభించింది- బొంబాయిరాష్ట్రంలో మిరియంపరిశ్రమ పునర్వ్యవస్థీకరించబడింది.

మిరియంపంట అభివృద్ధికిరాష్ట్రాల ప్రణాళికలలో 14 లక్షల 80 వేల రూపాయలు ఖర్చుకాగల పథకాలు చేర్చబడ్డాయి.

మిరియంపంట అభివృద్ధి చేసేందుకుగాను మద్రాసురాష్ట్రానికి భారతప్రభుత్వం ఒక పథకాన్ని మంజూరుచేసింది. అస్సాంలో ఒక మిరియంపంట పరిశోధనపథకం అమలుజరుగుతోంది- మిరియంపరిశ్రమ అభివృద్ధికిగాను బొంబాయి రాష్ట్రానికి ఒక లక్షయాభైవేల రూపాయలు కేటాయించబడింది. అస్సాంరాష్ట్రంకూడా ఇందుకు ఒక పథకాన్ని సిద్ధపరచి, దానిని నిర్వహించడానికిసొమ్ము కేటాయించింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలం పూర్తిఅయ్యేనరికి మిరియంపంట తనస్థానమైన నైరృతి భారతప్రాంతంనుంచి భారతదేశపు పశ్చిమతీరానికు కూడా వ్యాప్తి చెందగలదని ఆశించబడుతోంది.

బ్రిటిష్ మొబైల్ రేడియో టెలిఫోన్ - తమ కార్యాగారానికి ఎంతో మారంగా ఉండినూడా ఈ విధానం ద్వారా కొనుక్కొనవచ్చును- ఈ చిత్రంలో ఒక బ్రిటిష్ వ్యాపారస్తుడు కారునుండి తన ఆఫీసుకు ఫోన్ చేస్తుండటం చూడవచ్చును.

కాశ్మీర్‌లో ప్రదర్శనలు

ఆంగ్లో అమెరికన్ వైఖరికి నిరసనగా

శ్రీనగర్, ఫిబ్రవరి 2

గడచిన మూడురోజులనుండి భద్రతామండలి కాశ్మీర్ సమస్యపై ఆమోదించిన తీర్మానానికి నిరసనగా కాశ్మీర్‌లోయ అంతటా ప్రదర్శనలు జరుపబడుచున్నవి.

శ్రీనగర్, బారాముల్లా, అనంతనగర్‌లందు ప్రజలు గ్రూపులుగ్రూపులుగా సమావేశమై కాశ్మీర్ పట్ల బ్రిటన్ అమెరికాలు అవలంబిస్తున్న విధానాన్ని విమర్శించారు. పథానిన్రేవలా కాశ్మీర్‌పట్ల అవలంబించిన విధానాన్నిప్రజలు ప్రశంసిస్తున్నారు.

యు.పి.లో అవినీతి నేరాలు

లక్నో, ఫిబ్రవరి 2

1956 జూన్ నెల ఆఖరుతోఅంతమైన మూడు నెలలందు యు.పి. లో ఇద్దరు గజిటెడ్ ఆఫీసర్లు 524 మంది నాన్-గజిటెడ్ ఉద్యోగులు లంచగొండితనానికి పాల్పడినారని అధికారికంగా తెలుపబడుతున్నది.

ఈనిందితులలో పదమూడ్గురికికోర్టులచే శిక్షలువేయబడినవి. ఇకడిపార్టుమెంటల్ విచారణ జరిపి 181 మంది ఉద్యోగంనుండి శాశ్వతంగా తొలగింపబడినారు. తక్కినులునుకూడ ఉద్యోగాలకు రాజీనామా ఇచ్చినారు. 318 మందిపై ఇద్దరుగజిటెడ్ ఆఫీసర్లు కలుపుకొని ఇతర విధములయిన చర్యలు తీసుకొనబడినవి.

మధ్యప్రదేశ్‌నుండి తొలి కాంగ్రెసు విజయం

ఇందోర్, ఫిబ్ర 2

మధ్యప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు అలాట్ నియోజకవర్గంనుండిరిజర్వుస్థానానికి నామినేషన్‌నుదాఖలుచేసిన మాయారామ్ (కాంగ్రెసు) పోటీలేకుండా ఎన్నికయినారు.

ఈ స్థానానికి పోటీచేస్తున్న ఇద్దరు సభ్యుల్ఉపసంహరించుకొనుటవల్ల మాయారామ్ ఏకగ్రీవంగా ఎన్నికయినారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ కటజూ జోరా నియోజకవర్గం నుండి పోటీచేస్తున్నారు- వీరు జనసంఘం, పి-ఎస్-పి-, రామరాజ్యపరిషత్తు అభ్యర్థుల పోటీని ఎదుర్కొనవలసి వస్తున్నది.

న్యూయార్కులో కార్మికుల సమ్మె

న్యూయార్క్, ఫిబ్ర 1

ఇక్కడ నావకార్మికులు సుమారు నాలుగు వేలు నిన్నటి రాత్రినుండి సమ్మె ప్రారంభించారు.

ఈ కార్మికులు తమకు లభించుచున్న వేతనాలు హెచ్చింపబడాలని, పని చేయునపుడుయం తగ్గించబడాలనీ అధికారులకు తెలియజేసినారు. యీ సమ్మెను తమ లక్ష్యసాధనకు అతి మోటకరణంగా ప్రారంభించారట- ఒకవేళ యీసమ్మె విరుద్ధంగా పరిణమించినట్లయితే ఇక్కడ నుండి పంటచెడుకు మరియు బొగ్గు అవసరాల కలుగుతుందని ఆశించబడుతోంది.

గ్రామ ప్లానింగు, డెవలప్‌మెంటు కమిటీలు

తెలంగాణాలో కూడా ఏర్పాటు

హైదరాబాదు, ఫిబ్రవరి 2

పూర్వపు ఆంధ్రరాష్ట్ర ప్రాంతంలో గ్రామప్లానింగ్, డెవలప్‌మెంటు కమిటీలు వున్నవి- అటువంటి కమిటీలు తెలంగాణా ప్రాంతంలో కూడా ఏర్పాటు చేయబడ వలెనని ప్రభుత్వం ఇప్పుడు ఆదేశించింది. గ్రామప్లానింగు, డెవలప్‌మెంటు కమిటీలు ఈ క్రింది సభ్యులతో ఏర్పాటుచేయ బడుతాయి.

పంచాయతీ గ్రామాలందు పంచాయితీ సభ్యులు పోలీసు పటేలు మాలీపటేలు పట్వారీ గ్రామ కార్యకర్త- ఒకవేళ గ్రామం కమ్యూనిటీ ప్రాజెక్టు, డెవలప్‌మెంటు బ్లాకు లేక జాతీయ విస్తరణ సేవా కేంద్రం క్రింద ఉన్నట్లయితే- పంచాయితీలో హరిజనుల ప్రతినిధి లేనట్లు అయితే ఒక హరిజన సభ్యుడు ఈ కమిటీలో ఉంటారు.

పంచాయతీ లేని గ్రామాలందు తమాషాల్దారుచే గాని లేక బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరుచేగాని ఈ కమిటికి సభ్యులు నామినేట్ చేయబడుతారు. వీరి సంఖ్య ఐదుగురికి మించకుండా ఉంటుంది. వీరు శాంతిభద్రతలు పోలీసుపటేలు మాలీపటేలు పట్వారీ గ్రామ కార్యకర్త- ఒకవేళ గ్రామం కమ్యూనిటీ ప్రాజెక్టు, డెవలప్‌మెంటు బ్లాకు లేక జాతీయ విస్తరణ సేవా కేంద్రం క్రింద ఉన్నట్లయితే- హరిజన సభ్యుడు ఉండగలరు.

పైవారికి తోడు, పంచాయతీలు గల మరియు పంచాయతీలు లేని గ్రామ ప్లానింగు, డెవలప్‌మెంటు కమిటీలు కొందింటికి దిగువ వారు కోఆప్టు చేసుకోబడుతారు.

1. గ్రామంలోని రైతుల ప్రతినిధి 2. గ్రామంలోని చేతివృత్తివారి ప్రతినిధి 3. గ్రామంలోని సహకార సంస్థల ప్రతినిధి 4. వ్యవసాయ శాఖ ఏర్పాటుచేసిన సంస్థల ప్రతినిధి 5- గ్రామ వ్యవసాయ సంఘం ప్రతినిధి 6. ప్రతిభావంతుడైన ఒక ప్రౌఢ మిత్రుడు.

పంచాయతీ అధ్యక్షుడు కాని లేక అతడు లేనప్పుడు అతని పనులను చేసే హక్కుగల వ్యక్తిగాని పంచాయతీ ప్రాంతాలలోని గ్రామ ప్లానింగు డెవలప్‌మెంటు కమిటీకి అధ్యక్షుడుగా వుంటాడు పంచాయతీలేని గ్రామాలలో కమిటీ ఎన్నుకున్న వ్యక్తి అధ్యక్షుడుగా వుంటాడు. ఈకమిటీసభ్యుల మొత్తం సంఖ్య 20కి మించకూడదు. కమిటీలు అవసర మయినప్పుడల్లా సమావేశమవాలి. అధమం పక్షంలేక పెలకొక సారి సమావేశమవాలి.

ఈ కమిటీలు అవి యేర్పాటైన తేదినుండి 30- 6-1959 వరకూ పని చేస్తాయి. కమిటీలు తమకేటాయించిన కాలం సమాప్తమయినపుడు అనధికార సభ్యుల పదవీకాలం సమాప్తమవుతుంది.

పోకచెక్కల పంట అభివృద్ధి

రెండవప్రణాళికాకాలంలో రు 26 1/2 లక్షలకేటాయింపు

బెంగుళూరు, ఫిబ్రవరి 3

"భారతదేశంలోనివాణిజ్యపంటలలో పోకచెక్కల పంట ముఖ్యమైనది. పోకచెక్కలు భారతదేశమంతటా పుష్కలంగా పండబడడమే కాక, మైసూరు కేరళరాష్ట్రాలలోని చేలాది రైతులకు అది జీవనాధారం" అని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ ఇటీవల భారతీయ కేంద్రపోకచెక్కల సంఘ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

డాక్టర్ దేశముఖ్ తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు: "పోకచెక్కల పంట దీర్ఘకాలంగా నిర్లక్ష్యం చేయబడింది. ఇటీవలే [illegible]భుత్వం ఎక్కువశ్రద్ధ తీసుకోవడం ప్రారంభమయినది. 1949 లో [illegible] టి నెలకొల్పబడింది. పోకచెక్కల పంటకు సంబంధించిన పరిశోధన, పరిశోధనా పరిశోధనల వివరాలమీద ఆధారపడి వ్యవసాయం చేయవలసివున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పోకచెక్కల పంట అభివృద్ధికి, పరిశోధనలకు భారతప్రభుత్వం 26 1/2 లక్షలరూపాయలనుమంజూరుచేసింది. ఈ పరిశోధన అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వాలకు 12 లక్షల 54 వేల రూపాయలు కేటాయించబడ్డాయి. ద్వితీయ ప్రణాళికాకాలం అఖరుకు 27 లక్షల 22 వేల మణుగుల పోకచెక్కలు పండించాలనినిర్ణయించింది. రాష్ట్రాల పునర్విభజనాణం తర్వాత కేరళ, మైసూరు రాష్ట్రాలు కలిసి 21 లక్షల మణుగులపచక్కలను, అస్సాంరాష్ట్రం రెండున్నర లక్షల మణుగుల పచక్కలను పండించ గలదు. పశ్చిమ బెంగాలు, మద్రాసు, బొంబాయిలవంటి రాష్ట్రాలలో పోకచెక్కల పంట భూములు పరిమితంగా వున్నా, పంటను ఎక్కువచేసి ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించవచ్చును.

"పోకచెక్కలు పండేరాష్ట్రాలలో ప్రాంతీయ పరిశోధన కేంద్రాలను నెలకొల్పడంవల్ల అతి త్వరలోనే ఈ పరిశ్రమ న్యాయం సమృద్ధిని సాధించగలదు. దక్షిణ కెనడాలో నెలకొల్పబడిన కేంద్ర పరిశోధన కేంద్ర, ద్వితీయ ప్రణాళికా కాలంలో నెలకొల్పబడనున్న సాంకేతిక ప్రయోగ కేంద్రం యీ పరిశ్రమ పురోభివృద్ధికి తోడ్పడగలవు.

తెలంగాణాలో పొగాకుపంట

2642 వందల ఎకరాలలో

హైదరాబాద్, ఫిబ్రవరి 2

ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యంగా పొగాకు పండించే జిల్లాల్లో 1955-57 లో పొగాకుపంట తుది అంచనా చేయబడినది దీనిప్రకారం 25-12-56 నాటికి పుకయ గోదావరులు, కృష్ణా గుంటూరు జిల్లాలు, నెల్లూరు జిల్లాలోని కందుకూరు తాలూకాలోనూ, తెలంగాణా ప్రాంతంలోనూ 264200 యెకరాలు పొగాకు పంటక్రింద వున్నవి. ప్రస్తుతం 167.94 యెకరాలు కత్తిరించి నయి పొగాకు (కింకనూ, 96500 యెకరాలు గాటుపొగాకు క్రిందనూ వున్నవి). గడచిన యేడాది యిదే కాలంలోనాటికి యీ పంట క్రిందగల ప్రదేశం అంచనాలో పోల్చిచూస్తుంటే యీఅంచనాలో 1.1 శాతం హెచ్చుగల దనబడుతుంది.

"పొగాకు నాణ్యతను అభివృద్ధి చేయాలి"

పరిశోధనా కార్యకర్తల సమావేశంలో డాక్టర్ దేశముఖ్ ప్రసంగం

బెంగుళూరు, ఫిబ్ర 3

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ ఇటీవల ఇక్కడ పొగాకు పరిశోధనా కార్యకర్తల సమావేశాన్ని ప్రారంభిస్తూ సాగుచేయవలసిన పొగాకుకు గల ప్రాముఖ్యాన్ని వివరించారు. పొగాకుపంటవిషయంలో రాశికంటే రకానికి ఎక్కువ ప్రాముఖ్యత యివ్వాలనియన పాద్యరిక దేశాలు. "దేశంలో జనాభా పెరుగుతూ ఉండడం వల్ల ఎక్కువ భూమిలో ఆహార ధాన్యాలను ఇతోధికంగా పండించడం అవసరం అవుతుంది. తత్కారణంగా తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పొగాకును పండించడం ఎలాగు అనేవిషయమై విశేషప్రాధాన్యం ఏర్పడుతున్నది. పొగాకును దిగుమతి చేసుకొనే దేశాలకు నాణ్యమయిన పొగాకు అనేకదేశాలనుండి అమలీలగా లభిస్తోంది. అందువల్ల అపారంగా విశేష ద్రవ్యాన్ని సంపాదించి పెడుతున్న వర్జీనియా పొగాకునాణ్యాన్ని మనం పెంపొందించుకోవడం ఎంతైనా అవసరం. నాణ్యాన్ని అభివృద్ధి చేయడం ఎలాగు? అనేవిషయమై కూలంకషంగా పరిశీలనలు జరపడం అవసరం. లేని పక్షంలో ఎగుమతి వ్యాపారం దెబ్బతిని, మన వ్యవసాయార్థిక వ్యవస్థే ఛిన్నాభిన్నమై పోతుంది.

చుట్ట పొగాకు నాణ్యాన్ని పెంపొందించట్లయితే వి దేశాలలోనికి ఎంతైనా గిరాకీ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

ప్లానింగు కమిషను ద్వితీయప్రణాళిక క్రింద ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని పెంపొందించడానికి నిర్ణయించింది. తదృష్ట్యాపూర్వకంగా ఎక్కువ భూమిలో ఆహారధాన్యాలను పండించడం అవసరం కావచ్చును. కాబట్టి ఎకరం విస్తీర్ణంలో పొగాకు పంట ఎక్కువ పండేట్టు చూడడం, పొగాకును పదును చేయడానికి శ్రేష్ఠమైన పద్ధతులు కనిపెట్టడం, యింకా యితర అంశాలను గురించి పరిశోధనలు జరపడం అత్యవసరం. ఇతర పంటల విషయంలోకంటే పొగాకు పంట విషయంలో ఎక్కువ సమస్యలను గురించి పరిశోధనలుజరిపి పరిష్కరించవలసి ఉంటుంది. పొగాకు నాయు పెంపకం, భూమి పోషణ, కొత్త రకాల పొగాకు నారును తయారు చేయడం, పంటలకు తెగుళ్ళు తగలకుండా చూడడం, తగిన విధంగా పొగాకును పదునుచేయడం, ఇత్యాది సమస్యలెన్నో ఎదుర్కోవలసి ఉంటుంది. వీటికి తోడు పొగాకును నిల్వ చేయడం, బంగీ చేయడం మొదలైన వాటికి సంబంధించిన సమస్యలను గురించి కూడా పరిశోధనలు జరపవలసి ఉంటుంది."

ఆంధ్రలో వరిపంట

హైదరాబాదు, ఫిబ్రవరి 3

1956 డిసెంబర్ ఆఖరు నాటికి ఆంధ్రప్రదేశ్‌లో వరిపంట పరిస్థితి పై మధ్యకాలిక సమీక్ష సమర్పించబడినది- దాని ప్రకారం అన్నిజిల్లాల్లోనూ ప్రధానపంట నూర్పిళ్ళు, అరిగాయి కొన్ని స్థలాలలో జరుగుతున్నాయి. కృష్ణా చిత్తూరు, నెల్లూరు, కడప, పశ్చిమగోదావరి, కర్నూలు జిల్లాలలో రాలుబడిపూమూలంగా తక్కువగా ఉంటుందనీ, మిగిలిన అన్ని జిల్లాలలోనూ మామూలుగా ఉంటుందనీ భావించ బడుతున్నది- నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో చీడపట్టడం వల్లా, వర్షాలవల్లా పైరు దెబ్బతింది. కడపజిల్లాలో పైరు అధిక వర్షాలవల్లా, పశ్చిమ గోదావరి జిల్లాలో తెగుళ్ళు, చీడలవల్లా దెబ్బతింది. విత్తనాలు జల్లే కాలంలో కాలమాన పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తెలంగాణాలో ఒక్క ఖమ్మం జిల్లాతప్ప మిగిలిన జిల్లాల అన్నిటిలోనూ యీ సంవత్సరం వరి పంట క్రిందగల భూమి విస్తీర్ణం హెచ్చినట్టు అంచనా వేయబడింది- తెలంగాణాలో కొన్ని ప్రదేశాలలో పైరు అధిక వర్షాలవల్లా, చీడలు, తెగుళ్ళవల్లా చెడిపోయింది.

నిరాహార దీక్షా సన్నాహము

కృష్ణా జిల్లాలో ప్రాథమికోపాధ్యాయులచే

తేలప్రోలు, ఫిబ్రవరి 3

తమ జీతాల పెంపుదల, నరానరి పోజిషను తగ్గింపుల విషయములలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు వహించుచున్న నిరాదరణ విధానమునకు అసమ్మతి తెలియ జేయుడానికిగాను, ఫిబ్రవరి 14 వ తేదీన నిరాహార దీక్షలో పాఠశాలలలో పని చేయుటకు కృష్ణాజిల్లాలోని అన్ని సెంటర్లలోను ప్రాథమికోపాధ్యాయులు సన్నాహాక కృషి చేస్తున్నారు. తిరువూరు తాలూకా, పెంగోలను, కొండూరు, విసన్నపేట, పుట్టేల, దమరుండ, నూజివీడు తాలూకా, కలేరు, శోభనాద్రిపురం, గన్నవరం తాలూకా, తేలప్రోలు, అంకిపల్లి, విజయవాడ తాలూకా, విజయవాడ టౌను, పడమూరు, నందిగామ తాలూకా, వీరులపాడు, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట తాలూకా, గోపినేని పాలెం, గుడివాడ తాలూకా, పల్లవల్లేరు, పెదపారుపూడి, పెంట్రపగడ, కైలూరు తాలూకా, పల్లెవాడ సెంటర్ల ప్రాథమికోపాధ్యాయులు నిరాహార దీక్షా విజ్ఞప్తులపై సంతకాలు చేసి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రి గారికి, ఆయాతాలూకాల శాసన సభ్యులకు పంపుట జరిగింది; అన్ని తాలూకాలలోను, మిగిలిన సెంటర్లలోనూడ యీ కృషి చురుకుగా జరుగుతోంది.

విశ్వ విద్యాలయాల అధ్యాపకుల టీము

15వ తేదిన వాషింగ్‌టన్‌కు ప్రయాణం

తిరుపతి, ఫిబ్రవరి 3

భారతప్రభుత్వం దేశంలోని వివిధ విశ్వవిద్యాయాలకు చెందిన ముప్పది ఉపాధ్యాయుల టీమును యునైటెడ్ స్టేట్సులో నాలుగునెలల కాలం కొన్ని సెంట్రు చేసిన విశ్వవిద్యాలయాలలో జనరల్ ఎడ్యుకేషన్‌కోర్సుల నడ్డీ చేసేందుకై పంపుతున్నది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఎస్- గోవిందరాజులు నాయుడు ఈ ఉపాధ్యాయుల టీముకు నాయకుడుగా నియమించబడినారు. ఉపాధ్యాయులు ఫిబ్రవరి 11వ తేదీన ఢిల్లీలో సమావేశమై వాషింగ్‌టన్‌కు 15వ తేదీన బయలు దేరగలరు.

మహాత్మాజీ సంస్మృతి సమావేశము

హైదరాబాద్, ఫిబ్ర 2

మహాత్మాజీ పుణ్యస్మృతి సందర్భమున 30వ తేదీన భూదానోద్యమ జన్మస్థానమైన పోచంపల్లిలో పురప్రముఖులు భూదాన కార్యకర్తల సమావేశము జరిగింది- శ్రీయుతులు ఉమ్మెత్తల శేషవరావు, అంబాదాసు, లాడదాస్ మహజ, గామోజీ మాణిక్యరావు, బాల్చందు శ్రీనివాసరావు మొదలైన వారు పాల్గొనినారు- తమ తమ జ్ఞప్తియు, ప్రార్థన తర్వాత భూదానోద్యమము యొక్క క్రాంతిదృష్టాన్ని వివరించుచూ గ్రామదానాల ప్రాముఖ్యము వివరించబడింది.

18 ఏప్రిల్ 1957 వరకు తెలంగాణాలో పంచుటకు మిగిలియున్న సుమారు లక్ష ఎకరముల భూమి యొక్క పంచకాన్ని పూర్తిచేయుటకు, ఈ పంచకములో అన్ని పార్టీల కార్యకర్తలకు పనిచేసే అవకాశము ఉండునని స్పష్టము చేయబడింది.

భవిష్యత్కార్యక్రమము గురించి శ్రీ అచ్యుత్‌భాయీ అదిలాబాద్ జిల్లా, శ్రీనుభిక్షు, బహాయీలు నగరముజిల్లా శ్రీగామోజీ మాణిక్యరావు, నల్లగొండజిల్లా, ఉమ్మెత్తల శేషవరావు, హైదరాబాదుజిల్లాలో పని చేయదలుచుకొన్నట్టు, మిగిలిన తెలంగాణాలోని జిల్లాలు శ్రీ ఉమ్మెత్తం శేషవరావుగారి పర్యవేక్షణలో ఉండునని తెల్లడించబడింది.

పోచంపల్లి గ్రామ దానముగా ఇవ్వబడే విషయము గ్రామస్థుల దృష్టికి తేబడింది.

మంత్రి మందుల నరసింగరావు

వరంగల్‌కు 4వ తేదీ ఉదయం 9 గంటలకు కారులో వెళ్ళి అదే సాయంత్రం రాజధాని నగరానికి తిరిగి వస్తారు.

లేఖావళి

అకాడమీ ఆఫ్ డ్యాన్స్ డ్రామా అండ్ మ్యూజిక్

ఆర్యా!

దేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత కళాభివృద్ధికై పాటుపడుచున్న సంస్థలలో "సంగీతనాటక అకాడమీ ఆఫ్ డ్యాన్స్ డ్రామా అండ్ మ్యూజిక్" ఒకటి. వీరు ప్రతి సంవత్సరము రిపబ్లిక్ దినోత్సవములపే రిటగాన, నృత్య, నాట్య మరియు నాటక పోటీలు జరుపుదురు.

ఇందులో జరుగు అక్రమాలవల్ల కళాకారులకు అవమానం వాటిల్లుచున్నది. రెండు మూడు సంవత్సరములనుండి వీరు కళ పేరిట చేయు అన్యాయములకు చాలా సంస్థలు గురియగుచున్నవి. అందువల్లనే నాటక పోటీలలో పాల్గొనుటకు చాలా సంస్థలు ఈమధ్య అంగీకరించలేదు- నాటక పోటీలు జరుపునప్పుడు వీరవలంబించు పద్ధతులు అసంతృప్తికరముగా ఉన్నాయి.

ఇక వీరు నియమించు న్యాయమూర్తులు ఎక్కువ అనుభవముగల వారుగా ఉండుటలేదు.

కాబట్టి కళ పేరిట జరుగు ఎట్టి అన్యాయాలు, అవకతవకలు జరుగకుండా ఈసంస్థ సక్రమంగా నడచునట్లు కళాకారులకు న్యాయము చేకూర్చబడవలెనని కోరుచున్నాను

హైదరాబాద్ 31-1-57 — ఇట్లు ఒక కళాకారుడు

ధాన్యం ధరలు

ఆర్యా!

దినదినము అకస్మాత్తుగా కొంటున్న ధాన్యం ధరలనూర్చి ప్రభుత్వమునకు ఎన్నియో విధముల మొరపెట్టుకొనుట జరుగుచున్నది. యిందుకు ప్రతిఫలముగా చౌకధర ధాన్యం డిపోలు తెరపించి కొంత మేలుకలుగజేయు ప్రయత్నించినారు, కాని యెక్కడా ఆ డిపోలుకన్పడుటలేదు కన్పించినా, సరిపడుధాన్యము లేకుండా ఈ సాంతమువరకు ధరలు పెరుగుతూ వస్తున్నాయి. మూ. 49-0-0 ధరకలిగిన పల్లారియ్యము ఈ రోజున రూ- 75 లకు అమ్ముచున్నారు-ఇటువంటి విషమపరిస్థితిలో సామాన్యరూ- 100 ఆదాయముమించిన కుటుంబాలే ఇక్కట్లపాలగుచుండగా యిక సామాన్య కుటుంబీకులు పడుబాధలు లెక్కకుమించినవి- కావున ప్రభుత్వమువారు ఈ విషయానికి తగు ప్రాముఖ్యము నొసగి, ధాన్యం ధరల అదుపులోనికి తెచ్చి సహకరించుటకై ప్రార్థన.

ఇట్లు
పి. వి. రామనర్సయ్య
హైదరాబాదు | 2- 2- 1957

ఇంటర్వ్యూ

నౌనెహాల్ గ్రైప్ సిరప్
పిల్లల క్రింది రోగాలలో ఉపయోగపడును.

నౌనెహాల్ బేబీటానిక్
పిల్లలక్రింది రోగాలలో ఉపయోగపడును.

- మలబద్ధకం
- అపచనం
- పాలపోయడం
- విరోచనాట
- పండ్లు వచ్చుట
- యకృతముతిల్ పెరుగుట
- నిద్రలోభయపడుట
- నోరువచ్చుట
- పొట్లకాయట
- దాహం

- శారీరికదౌర్బల్యం
- బాలక్షయ
- ఎముకలమెత్తబడుట
- చిగుళ్లవాయుట
- రోగానివారణా నంతర దౌర్బల్యం
- గజ్జి
- బొల్లివాపును
